# Kurkure brand campaign with Juhi Chawla

## కుర్‌కురే నూతన క్యాంపెయిన్

హైదరాబాద్: పెప్సీకో నమ్‌కీన్ బ్రాండ్ కుర్‌కురే ట్రై తేడా యార్ అంటూ సరికొత్త ప్రచారానికి శ్రీకారం చుట్టింది. కుర్‌కురేకి అంబాసడర్‌గా వ్యవహరిస్తున్న బాలివుడ్ సినీ నటి జుహీచావ్లా మరో కొత్త ట్రై తేడా యార్ ప్రచారం నిర్వహిస్తోంది. సాధారణ తీరుతెన్నులకు భిన్నంగా వ్యవహరించాల్సిందిగా జుహీచావ్లా వినియోగదారులను కోసడం ఈ క్యాంపెయిన్‌లో విశేషం. ఈ సందర్భంగా పెప్సీకో ఇండియా ఇండియన్ స్నాక్ కేటగిరి ఈవీపీ నళిన్ సూద్ మాట్లాడుతూ కుర్‌కురే ఎప్పుడు వినూత్నతను ప్రోత్సహిస్తూ వచ్చిందన్నారు. తేడా హై పర్ మేరా హై అంటూ ఈ బ్రాండ్ మార్కెట్‌లో తన పయనాన్ని గుర్తుచేశారు. ఇప్పుడు ట్రై తేడా యార్ నినాదంతో మరింత ముందుకు తీసుకెళుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా జుహీచావ్లా మాట్లాడుతూ కుర్‌కురేతో నాకు ఎన్నో ఏళ్ల వినోదభరితమైన అనుబంధం ఉంది. ఈ క్యాంపెయిన్ షూటింగ్‌ను కూడా నేను ఎంతో ఎంజాయ్ చేశాను. పాత తరం అమ్మ సరికొత్త తరం అమ్మగా పరివర్తన చేందడం ఎంతో స్ఫూర్తిదాయకం అని అన్నారు.

